# మహిళా సంక్షేమ సంబరాలులో పాల్గొన్న మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

దుబ్బాక (వాయిస్ టుడే): జూన్ 13, మహిళలకు రిజర్వేషన్ ద్వారా అన్నింటిలో అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది రెండుసార్లు కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేయడం మన అదృష్టం

సంక్రాంతి ముందు గంగిరెద్దుల ఎన్నికల ముందు ఎంతో మంది వస్తారు.. . వారిని నమ్మవద్దు మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఆశీర్వదిస్తే తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటాం కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను పిచ్చోడు చేతికి అప్పగించవద్దు

దుబ్బాకకు ఎలాంటి అభివృద్ధి కావాలని మంత్రి హరీష్ రావు సహకారంతో నిధులు మంజూరు చేసుకుంటున్నాం

మంత్రి హరీష్ రావు కామెంట్స్:- తెలంగాణ రాష్ట్రం పుట్టిన రోజు జరుపుకుంటే బిజెపి కాంగ్రెస్ జీర్ణించుకోవడం లేదు. గతంలో ఎన్నో ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం ఎందుకు కృషి చేయలేదు?

ఎండకాలంలో ఇంటింటికి నీరు వచ్చిందంటే కేసీఆర్ కృషి కాదా దేశంలో 13 రాష్ట్రాల్లో బీడీలు చేసే అక్కాచెల్లెళ్లకు పెన్షన్ లేదు కానీ తెలంగాణ లో 2016/- ఘనత కేసీఆర్ ది

షోలాపూర్ లో 8 రోజులకు, నాందేడ్ లో 4 ఒక్కసారి నల్ల వస్తే తెలంగాణ నిమిత్తం నల్ల నీరు వస్తుంది. గతంలో 200 పెన్షన్ ఉంటే ఈరోజు 2016 రూపాయల ఆసరా పెన్షన్ ఇస్తుంది కేసీఆర్ ప్రభుత్వం. ఇతర రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం 6 వందల పెన్షన్ ఇస్తే మనం 2000 ఇస్తున్నారు గుజరాత్ లో రెండు రోజుల పవర్ హాలిడేలు ఉంటే తెలంగాణలో 24 గంటల కరెంటు తెలంగాణలో గింజ లేకుండా పంట



కొంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం

తెలంగాణలో 12 లక్షల మంది ఆడపిల్లల పెళ్లికి సాయం చేసాం. గుజరాత్ లో ఇచ్చేది పన్నెండు వేలు అది కూడా రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేసుకున్నాం. 70./. డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్నాయి. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా న్యూట్రిషన్ కిట్స్ ప్రారంభం... గర్భిణీలకు

గర్భని కి 4వ, 7వ నెలలో ఈ కిట్స్ అందిస్తాం గర్భిణీకి రక్తం హీనత తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వ%శీ% లక్ష్యం. ఇప్పటికే ఆరోగ్య అనే లక్ష్మి కొత్త పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే మహిళలకు పెద్ద జబ్బుల నుండి తప్పించేందుకు ఈ ఆరోగ్య మహిళా పథకం ఉపయోగపడుతుంది.ఆరోగ్య మహిళా పథకం ద్వారా మహిళలకు స్కానింగ్లు అవసరం ఉంటే సిద్దిపేటలో ఉచితంగా తీపిస్తామతీపిస్త మహిళలపై వేధింపులు నివారించేందుకు షీ టీమ్స్ ఏర్పాటు చేస్తాం. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేకాట క్లబ్బులను ఉక్కు పాదంతో నలిచారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రంలో అంగన్వాడీలకు 5,6 వేలకు ఎక్కువ లేదు.. తెలంగాణలో 13500/- ఎండాకాలంలో కూడా వెళ్లేవాగం దుంకడం కేసీఆర్ చేసినా పని కదా?

13 లక్షల నుంచి 62 లక్షలు మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తున్నామంటే కెసిఆర్ ఘనత కాదా? పోయిన యాసంగి 47 మెట్రిక్ టన్నులు. ఇప్పటిదాకా 6 వేల 37 కోట్లు రూపాయలు ఇచ్చాం ఇంకో 6000 కోట్లు మూడు నాలుగు రోజుల్లో ఇస్తాం

అక్క చెల్లెల తోడు నీడకు కృషి చేస్తుంది కేసీఆర్ ప్రభుత్వం. పనిచేసే వాళ్లను దీవించండి...ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తాం మంచినీ మంచి చెడును చెడు అనండి

నిజాన్ని ప్రచారంలో పెట్టకపోతే అబద్ధం ఊరెళుతుంది డాక్టర్.. బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన మాట. ఒకప్పుడు చెరువులో నీరు లేక చేపలు ఎందుకు పోతుంటే ఈరోజు చేపలు పట్టడానికి చెరువులో నుండి నీరు వదలాల్సిన పరిస్థితి ఏర్పడింది....ఇది కెసిఆర్ ఘనత

ఇతర రాష్ట్రాల నుంచి నాట్లు వేయడానికి మొగ కూలీలు వస్తున్నారంటే తెలంగాణ అభివృద్ధి ఎంతుందో ఆలోచించండి....



## పేలుడు పదార్థాలకు కుట్రపడిన నలుగురు మావోయిస్టు సానుభూతిపరులు అరెస్ట్

అశ్వాపురం, జూన్ 13: (వాయిస్ టుడే న్యూస్ ,)భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మావోయిస్టు పార్టీ కొరియర్లు, మిలీషియా సభ్యులను అరెస్ట్ చేసినట్టు మణుగూరు సబ్ డివిజన్ డిఎస్పి రాఘవేందర్ తెలిపారు. సోమవారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వాపురం మండలం లోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వద్ద అనుమానస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా నిషేదిత మావోయిస్టు ప్రసాదరావు, దామోదర్, సుగుణ ఆదేశాల మేరకు ఇరప రామారావు, కొమరం అర్జున్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి, కన్నెబోయినవెంకటేశ్వర్లు అనే నలుగురు మావోయిస్టు సానుభూతి పరులు పోలీస్ పార్టీలను లక్ష్యంగా చేసుకోవడం రోడ్డుపై యంత్రాలను నిప్పు అందించడం వంటి పన్నాగంలో వారిపై విచారణ చేసి తర్వాత వారిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఇరుప రామారావు అనే వ్యక్తి మదనపల్లి, ఎర్రబోరు గ్రామాల రోడ్డు మధ్య లో మందు పాత్ర పేల్చిన కేసులో ముద్దాయని రెండు సార్లు జైలు శిక్ష అనుభవించాడని తెలిపారు. వీరి వద్ద నుంచి ఐదు మందు పాత్రలు వైరు లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు మణుగూరు డి.ఎస్.పి రాఘవేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ చెన్నూరి శ్రీనివాస్, యస్ ఐ లు సముద్రాల జితేందర్, సురేష్ ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓరుగంటి వెంకటేశ్వర్లును పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



అశ్వాపురం, జూన్ 13. (వాయిస్ టుడే న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , ప్రభుత్వ విప్ , పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెష్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య తండ్రి ఓరుగంటి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని ఇంటికి తిరిగివచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి స్వగృహం నాకు వెళ్లి పరామర్శించి,యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, గొల్లగూడెం ఎంపీటీసి ఎనిక రవి, చింతిర్యాల సర్పంచ్ కల్లూరి లక్ష్మణ్, నాయకులు చిలక వెంకటరమయ్య, తూము చిన్న రాఘవులు, మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె నయీమ్, మండల ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ, మణుగూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభుదాస్, మేకల రవి, ఎండి జావీద్, జూపెల్లి కిరణ్, మడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యా వ్యవస్థను పరిశీలిస్తున్న కేంద్ర, రాష్ట్ర విద్యా బృందాల అధికారులు:-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



భువనగిరి,జూన్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి) :-పోచంపల్లి మండలంలోని భీమనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ,రాష్ట్ర ప్రభుత్వ బృందాలు సందర్శించారు.పాఠశాలలో నిర్వహిస్తున్న ఆయా కార్యక్రమాలను పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్న బోధనభ్యాసన సామాగ్రిని పరిశీలించారు.తరగతి గదిలో బోధనాభ్యాసన సామాగ్రి పనితీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతిలో తొలిమెట్టు నిర్వహణ ఫలితాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో లైబ్రరీ నిర్వహణ లను , మన ఊరు మనబడి ద్వారా నిర్మించిన నూతన పాఠశాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోచంపల్లిలో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు.మధ్యాహ్న భోజనము ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

భువనగిరిలో : స్థానిక మునిసిపల్ కమిషనర్ మీటింగ్ హాల్ లో జరిగిన సమావేశంలో జిల్లాలో తొలిమెట్టు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమ అమలుతీరుపై ఈ కార్యక్రమంలో యువత లేదా యువ సంఘాలతో భేటీ అయు కమ్యూనిటీ వాలంటీర్ల భాగస్వామ్యంలో ఎలా, విద్యార్థులకు బోధన చేసారో తెలుసుకున్నారు.ఈ సమావేశలో యువ సంఘాల ప్రతినిధి కరున్ మాట్లాడుతూ వారు పాఠశాలలకు వెళ్లి ప్రతి శనివారం పిల్లలకు పాఠ్యాశాలు బోధించేవారని, యువకులు పోస్ట్ గ్రాడ్యుయేట్స్, యం.టెక్, యం.బీ.ఎ చేసావారు ఉన్నారని,వారు పిల్లలకు ఆంగ్లం, గణితం,కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తునారని తెలియజేశారు.

అనంతరం కేంద్ర బృందం ఈ కార్యక్రమం ఫలితం ఎలా ఉందో యువకులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.టి ఎస్ ఐ సి ప్రతినిధి అపూర్వ భాస్కర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటింటా ఇన్నోవేటర్,స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్, ఇన్నోవేషన్ సెంటర్ల పనితీరు ను కేంద్ర బృందానికి వివరించారు.ఇంటింటా ఇన్నోవేటర్,స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఎన్నిక అవుతూ ముందు ఉంటుందని తెలిపారు. అనంతరం జన్యా అనే సంస్థ వేణు ప్రియ గారు - పాఠశాలలలో పిల్లలకు ప్రయోగాత్మకంగా,చేయడం ద్వారా నేర్చుకోవడం అనే పద్ధతిలో పాఠ్యాంశాల భావనలను నేర్చుకునే విధానం పి.పి.టి ద్వారా తెలియజేసారు.తదుపరి కేంద్ర బృందం ఈ పద్దతి ద్వారా ఫలితాలు ఎలా వచ్చాయో అడిగి తెలుసుకున్నారు . అనంతరం యువ కార్యకర్తలకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు.

ఆలేరులో : ఆలేరులోని భవిత కేంద్రాన్ని సందర్శించి,అక్కడ ప్రత్యేక అవసారాలు గల పిల్లలకు నిర్వహించే కార్యక్రమాలు, లబ్ది పొందే విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులు చేసిన కలాకృతులను చూసి ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో కేంద్ర ప్రభుత్వ, విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ అమర్ ప్రీత్ దుగ్గల్,డిప్యూటీ సెక్రెటరీ సుధా మీనా,సీనియర్ కన్సల్టెంట్ ఇంద్రజిత్ వస్త్రా,తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సెక్రెటరీ వాకటి కరుణ,పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన,విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ బి.వెంకట నర్సమ్మ,రాష్ట్ర సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్,రాష్ట్ర టెక్నికల్ ఇంజనీర్జి దుర్గ ప్రాసాద్,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖాధికారి నారయణ రెడ్డి,సెక్టోరల్ అధికారులు,ఆండాలు, శ్రీనివాస్,కె.జోసెఫ్,భువనగిరి మండల విద్యాశాఖాధికారి నాగవర్ధన్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల్లగా ట్రిబుల్ ఆర్ రైతులకు పోలీసులు సంకెళ్ళు వేసి కోర్టుకు తీసుకెళ్లడం అమానుషం


### బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి

భువనగిరి, జూన్ 13 (వాయిస్ టుడే):- ట్రిపుల్ ఆర్ రైతులకు బేడిలు వేసి భువనగిరి పిడీఎం కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు రైతులకు సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకొని రావడం పై బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ భూముల కోసం పోరాటం చేస్తున్న రైతులకు పోలీసులు బేడిలు వేసి కోర్టులో హాజరు పర్చడం సమంజసం కాదని, మే 30వ తేదిన భువనగిరి కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసిన రైతుల పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి భువనగిరి రూరల్ పోలీసులు అదే రోజు రిమాండుకు తరలించారని, ఆ రైతులను మంగళవారం రోజు భువనగిరి పిడిఎం జడ్జ్ కోర్టు లో హాజరు పర్చేందుకు రైతులకు బేడిలు వేసి మరి పోలీసులు కోర్టులో హాజరుపర్చడం అనేది రైతులను ఉగ్రవాదుల లాగా పోలీసులు చూస్తున్నారని,పోలీసుల తీరుపైన బిజెపి నేత గూడూరు నారాయణ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ప్రజా స్వామ్య దేశంలో రైతులు తమ భూముల కోసం ఆందోళనలు చేస్తే దొంగతనాలు,హత్యలు చేసిన వాళ్ళ లాగా పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైల్లో పెట్టడం హేయమైన చర్య అని బిజెపి నేత గూడూరు నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బేడీలు వేసి తీసుకురావడం వల్ల వారి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఎంతగానో బాధ పడ్డారని నారాయణ రెడ్డి వాపోయారు.



## దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్న మంత్రి చామకూర మల్లారెడ్డి

పిర్జాదిగూడ, జూన్ 14( వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మహిళా సంక్షేమ దినోత్సవం సందర్బంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలని కాన్వెంషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చామకూర మల్లారెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమములో భాగంగా మహిళా కార్పొరేటర్లకు, కార్పొరేషన్ మహిళా అధికారులకు సన్మానం చేయడం తదుపరి మహిళామణులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## బెస్ట్ కౌన్సిలర్ అవార్డు అందుకున్న కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి

దుబ్బాక( వాయిస్ టుడే) : జూన్ 13, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు మహిళా దినోత్సవ సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని రజినీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న కార్యక్రమంలో జిల్లా మంత్రి హరీష్ రావు గారు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గాలరా చేతుల మీదగా కౌన్సిలర్ గోనేపల్లిదేవలక్ష్మి - సంజీవరెడ్డి గార్లకు బెస్ట్ కౌన్సిలర్ అవార్డుని అందించారు కౌన్సిలర్ గారు చేస్తున్న మంచి కార్యక్రమం తోనే ఈ అవార్డు వారికి ఉత్సవాన్ని అందిస్తది అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గన్నేవనితా భూమిరెడ్డి, వైస్ చైర్మన్ అధికం సుగుణ- బాలకిషన్ మరియు కౌన్సిలర్ లు కో ఆప్షన్ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## ఐ. టి.ఐ .అడ్మిషన్లకు గడువు తేదీ పొడగింపు



దుబ్బాక (వాయిస్ టుడే) :జూన్ 13, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని, ఐ .టి .ఐ. అడ్మిషన్లకు అవకాశం..... దరఖాస్తు చేయడం సులువు..... పూర్తి చేసిన వారికి ఎనలేని అవకాశాలు ఐ, టి,ఐ, అడ్మిషన్ కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం పొడగింపబడినది. ఈనెల 10వ తేదీ వరకే ఉన్న అవకాశాన్ని 19వ తేదీ వరకు పొడిగించినట్లు గవర్నమెంట్ ఐ .టి.ఐ.దుబ్బాక మున్సిపల్ డి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలియజేశారు. www.iti.teangana.gov.in ఇది మీరు ఉపయోగించవలసిన వెబ్ సైట్. జతపరచవలసిన వెబ్ సైట్. జత పరచవలసిన ధ్రువపత్రాలు మీ ఫోటో తో పాటు వెబ్ సైట్ నందు అప్లోడ్ చేసుకోగలరు ఇతర వివరాలకు మీ దగ్గరలోని ఐ ,టి,ఐ, ని సంప్రదించండి.




## కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 62వ బ్రాంచును ప్రారంభోత్సవం చేసిన

### కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్

పిర్జాదిగూడ, జూన్ 13 (వాయిస్ టుడే): (పి ఎం సి )5 వ డివిజన్ పర్వతాపూర్ రాంనగర్ కాలనీలో ఈరోజు ఉదయం 10 గంటలకు కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 62వ బ్రాంచ్ ను స్థానిక కార్పొరేటర్ బోడిగే స్వాతి కృష్ణ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ కాకతీయ స్కూల్ దినదిన అభివృద్ధి చెందాలని పిల్లలు అందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని మాట్లాడారు స్కూల్ యాజమాన్యం కార్పొరేటర్ బొడిగ స్వాతి కృష్ణ గౌడ్ కి శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్స్ యాజమాన్యం మరియు సిబ్బంది,విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు.

## ఉత్తమ అంగన్వాడి టీచర్గా ప్రశంస పత్రం అందుకున్న రెడ్డి అరుణ

అశ్వాపురం, జూన్ 13.(వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు - 1 అంగన్వాడీ టీచర్ రెడ్డి అరుణ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో బాగంగా మంగళవారం మణుగూరు లో జరిగిన మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రే గా కాంతారావు చేతుల మీదుగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ప్రశంస పత్రం అందుకున్నది.

